క్లుప్తంగా

ఫ్లెక్సీలు కడితే జరిమానా

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ చౌక్‌ల్లో, డివైడర్ల మధ్యలో, ప్రభుత్వ బోర్డులపై మున్సిపల్ అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తుగా బల్దియా నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేస్తామని వెల్లడించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు

నార్నూర్: నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని ఏవో జాడి దివ్య అన్నారు. శనివారం గాదిగూడ మండల కేంద్రంతో పాటు లోకారి(కె) గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. ఏజెన్సీ నకిలీ విత్తనాలు అమ్మి గిరిజనుల మోసం చేయవద్దన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై విచారణ

బోథ్: మండల కేంద్రంలో గతంలో నిర్మించిన మరుగుదొడ్లను ఏపీడీ రవీందర్ రాథోడ్ శనివారం పరిశీలించారు. ఇటీవల మరుగుదొడ్లు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని ఓ వ్యక్తి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. అక్రమాలు జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి అంజయ్య ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఆదిలాబాద్‌టౌన్: చట్టాలపై అవగాహన అవసరమని షీటీం ఇన్‌చార్జి ఎస్సై సునీత సూచించారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని పలు షాపింగ్ మాల్స్‌లో పనిచేసే మహిళా సిబ్బందికి షీటీం సేవలపై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధిస్తే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, పోక్సోయాక్ట్ చట్టాలపై అవగాహన కల్పించారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

ఆదిలాబాద్‌రూరల్: కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అంకాపూర్‌లో ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అన్యాయాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సెద్మకి ఆనంద్‌రావ్, గిమ్మ సంతోశ్, పోతరాజు సంతోశ్, భీంరావ్, మనోజ్, రాంరెడ్డి పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

ఇంద్రవెల్లి: ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో జరుగుతున్న ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని డీఆర్‌డీవో కిషన్ అన్నారు. శనివారం మండలంలోని దనోర(బి) గ్రామానికి సందర్శించి ఉపాధి పనులను పరిశీలించారు. ఉదయం, సాయంత్రం మాత్రమే కూలీ పనులు చేయాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలత, ఏపీవో జాదవ్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం

నేరడిగొండ: క్రీడలతో స్నేహభావాన్ని ఏర్పడుతుందని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండలంలోని వడూర్‌లో వడూర్ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించారు. క్రీడాకారులకు టీషర్టులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆడె గజేందర్, సర్పంచ్ గాదె సమత, ఉప సర్పంచ్ ఫయ్యాజ్, గాదె శంకర్, భూషణ్, దేవేందర్ రెడ్డి, సుభాష్ గౌడ్, శ్రీకాంత్, రమేశ్, రాంపెద్ద బాపు, ఊశన్న, సుశీల్, గంగారెడ్డి పాల్గొన్నారు.

భక్తి మార్గంలో పయనించాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ భక్తిమార్గంలో పయనించాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శనివారం మండలంలోని బుగ్గారం (బి) గ్రామంలో శ్రీ జగదాంబదేవి, శ్రీ సంత్ సేవలాల్ మహరాజ్ ఆలయాల 11వ వార్షికోత్సవం నిర్వహించారు. జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్‌లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. పూజారి శ్రావణ్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

తహసీల్దార్‌ను కలిసిన సార్క్ సభ్యులు

ఆదిలాబాద్‌రూరల్: మావల తహసీల్దార్ ఇమ్రాన్‌ను సార్క్ మానవహక్కుల సభ్యులు శనివారం ఆదిలాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా సార్క్ మానవ హక్కుల ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. మావల మండలంలోని పలు సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. స్పందించిన తహసీల్దార్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కలిసిన వారిలో సార్క్ మానవ హక్కుల సభ్యులు సందీప్, సన్నీ ఉన్నారు.

ఉచిత శిక్షణ.. ఉపాధికి నిచ్చెన



టైలరింగ్ శిక్షణలో మహిళలు, యువతులు

- టైలరింగ్, ఎంబ్రాయిడరీలో మహిళలకు శిక్షణ
- అతివలకు అండగా సాయి వైకుంఠ ట్రస్ట్

కైలాస్‌నగర్: మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలనే ఉద్దేశంతో సాయి వైకుంఠ ట్రస్టు వారికి చేయూతనందిస్తోంది. టైలరింగ్, ఎంబ్రాయిడరీ (మగ్గం) కోర్సుల్లో మహిళలకు ఉచితంగా శిక్షణనిస్తూ.. అండగా నిలుస్తోంది. ఇప్పటి వరకు ఐదు బ్యాచ్‌ల శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకోగా.. ప్రస్తుతం ఆరో బ్యాచ్‌కు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్నమహిళలు, యువతులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. మహిళలు స్వయంగా టైలరింగ్, మగ్గం షాపులు ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందుతుండగా పలువురు తమ తమ ప్రాంతాల్లో ఇతర మహిళలు, యువతులకు శిక్షణ ఇస్తూ.. రాణిస్తున్నారు.

ఉపాధికి ఊతమిచ్చేలా..

జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ హోమియోపతి వైద్యుడు రవి కిరణ్‌యాదవ్ తన సాయి వైకుంఠ ట్రస్టు ద్వారా మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ కోర్సుల్లో ఉచితంగా శిక్షణనందిస్తున్నారు. మహిళలు మగ్గం వర్క్‌పై ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో ఇటీవలి కాలంలో మార్కెట్‌లో ఎంబ్రాయిడరీ (మగ్గం వర్క్‌కు) మంచి డిమాండ్ ఏర్పడింది. దీన్ని మహిళలు సద్వినియోగం చేసుకునేలా ట్రస్ట్ భవన్‌లో గత మూడేళ్ల నుంచి శిక్షణనందిస్తున్నారు. టైలరింగ్ 60, మగ్గం 60 చొప్పున ఒక్కో బ్యాచ్‌లో 120మందికి శిక్షణనిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.3గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4..30 గంటల వరకు రెండు బ్యాచ్‌లుగా 30 మంది చొప్పున ఆయా కోర్సుల్లో శిక్షణనిస్తున్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందిస్తూ.. వారి ఉపాధికి ఊతమిస్తున్నారు.



ఎంబ్రాయిడరీకి ఉపయోగించే సామగ్రి



బ్లౌజ్ కటింగ్‌ను వివరిస్తున్న శిక్షకురాలు వీణా

ఉచిత శిక్షణ



మార్కెట్‌లో మగ్గంవర్క్ (ఎంబ్రాయిడరీకి) డిమాండ్ ఉంది. ఒక్కో బ్లౌజ్‌కు డిజైన్ వేయించాలంటే రూ.1500 నుంచి రూ. 4వే ల వరకు మగ్గం నిర్వాహకులుతీసుకుంటున్నారు. ఇలాంటి డిమాండ్ కలిగిన కోర్సు ను సాయి వైకుంట ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందజేస్తున్నారు. – రాజశ్రీ, శాంతినగర్

ఉపాధికి దోహదపడేలా



టైలరింగ్, మగ్గంవర్క్‌పై ఉచితంగా అందిస్తున్న శిక్షణ తమలాంటి వారికి ఎంతో ఉపయోగపడుతుంది. నైపుణ్యం కలి గిన శిక్షకులతో శిక్షణ అంది స్తున్నారు. ఆధునికత కనుగుణంగా మెళుకువలు నేర్పిస్తున్నారు.

– నవనీత, తలమడుగు

మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి

ఆదిలాబాద్‌రూరల్: గిరిపుత్రులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కొలాం ఆశ్రమ పాఠశాలలో వేసవి క్రీడ శిక్షణ శిబిరాల్లో భాగంగా అవగాహన తరగతులు నిర్వహించారు. దెయ్యాలు, భూతాలు, చేతబడి, దిష్టి, మంత్రాలు, తంత్రాలు ఉన్నాయని కొందరూ అమాయక ప్రజలను దోచుకుంటున్నారన్నారు. ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చినా.. ఆసుపత్రులకు మాత్రమే వెళ్లి చికిత్స చేయించుకోవాలన్నారు. అనంతరం మూఢనమ్మకాలను పారదోలేలా ప్రయోగకత్మకంగా చేసి చూపించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, క్యాంప్ కన్వీనర్ లక్ష్మణ్, రవీందర్, విజయలక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలి

ఇంద్రవెల్లి: ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని ఇంద్రవెల్లి అటవీశాఖ అధికారి సంతోశ్‌కుమార్ అన్నారు. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కేస్లాపూర్ గ్రామానికి సందర్శించి నాగోబా వనంలో పారిశుధ్య పనులు చేయించారు. కేస్లాపూర్ నుంచి ముత్నూర్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. నాటిన మొక్కలు రక్షించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఎస్‌వోలు నర్సయ్య, రాజేందర్, విద్యానంద్ రెడ్డి, చంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్: అటవీశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పొచ్చర జలపాతం వద్ద ×మిషన్ లైఫ్ లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్¥ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీవో బర్నోబా జలపాతం వద్ద ఉన్న ప్లాస్టిక్, చెత్తను సిబ్బందితో కలిసి తొలగించారు. ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌వో ప్రణయ్, పొచ్చర సర్పంచ్ మల్లేశ్, బోథ్ ఈవో అంజయ్య, కట్ట భూమేశ్, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



పారిశుధ్య పనులు చేయిస్తున్న అధికారులు

‘విధుల్లో నిర్లక్ష్యం తగదు’

తలమడుగు: వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం తగదని జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్ అన్నారు. శనివారం మండలంలోని కుచూలపూర్ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి నరేంద్ర రాథోడ్ తనిఖీ చేశారు. ఎంతమంది ఏఎన్ఎంలు, సిబ్బంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సిబ్బంది సంధ్యారాణి, ఏఎన్ఎంలు విద్యలత, సువర్ణ, ఆశవర్కర్లు, రమ, నంద తదితరులు పాల్గొన్నారు.

చిత్త శుద్ధితో విధులు నిర్వహించాలి

జైనథ్: వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, చిత్త శుద్ధితో విధులు నిర్వహించాలని ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలస్థాయి జన ఆరోగ్య సమితి సమావేశానికి హాజరయ్యారు. పీహెచ్‌సీలు, వాటి పరిధిలోని సబ్‌సెంటర్లను తెరిచి ఉంచాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాఘవేంద్ర రావు, ఎంపీడీవో గాజనన్ రావు, మెడికల్ ఆఫీసర్లు నయనతా, సుచల, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్

ప్రతీవార్డులో సీసీరోడ్ల నిర్మాణం



పనుల నాణ్యతపై ఆరా తీస్తున్న జోగు ప్రేమేందర్

కై లాసనగర్: పట్టణంలో ప్రతీవార్డులో సీసీరోడ్ల నిర్మాణం చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని 49వ వార్డు భుక్తాపూర్ పరిధిలో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను శనివారం చైర్మన్ పరిశీలించారు. పనుల నాణ్యతపై ఆరా తీసి, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వెనుగంటి ప్రకాశ్, జాగృతి జిల్లా అధ్యక్షుడు రంగినేని శ్రీనివాస్ రావు, సాయిని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌రూరల్: 2023– 24 సంవత్సరానికి గాను అర్హులైన వెనుకబడిన తరగతులకు చెందిన న్యాయశాస్త్ర పట్టభద్రులై బార్ అసోసియేషన్‌లో పేరు నమోదై ఉన్న వారి నుంచి న్యాయ పరిపాలన శిక్షణ కోసం జిల్లాలోని లా ఆఫీసర్‌లకు అటాచ్ చేయడం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రాజలింగు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 నుంచి 27లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

దోభీఘాట్ నిర్వహణకు..

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని దస్నాపూర్‌లో ఆధునాతన దోభీఘాట్ ఏర్పాటు చేయడం జరిగిందని, దోభీఘాట్ నిర్వహణకు రజక సంఘాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రాజలింగు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 నుంచి 27 వరకు బీసీ అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎస్పీని కలిసిన లంబాడా నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలోని లంబాడా సంఘ నాయకులు శనివారం ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డిని జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో కలిశారు. లంబాడా గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఇంద్రవెల్లిలోని సంత్ సేవాలాల్ మహరాజ్ జెండా ఆవిష్కరణ, ఉట్నూర్‌లో సంత్ సేవాలాల్ స్మృతి వనం కోసం జీసీసీ పెట్రోల్ బంక్ పక్కన ఆరు గంటల భూమి కేటాయించేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో లంబాడా జేఏసీ జిల్లా అధ్యక్షుడు నరేశ్‌జాదవ్, బానోత్ రామారావు, ఉపాధ్యక్షుడు రాథోడ్ శేషారావు, సలహాదారులు జాదవ్ గోపాలరావు, కిషన్ చౌహన్, అమర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సర్వసభ్య సమావేశం వాయిదా

తాంసి: సర్వసభ్య సమావేశానికి సభ్యులు హాజరు కాకపోవడంతో శనివారం నిర్వహించాల్సిన తాంసి మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. ఎంపీపీ మంజుల అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరు కాకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపీడీవో భూమయ్య తెలిపారు.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూర్‌రూరల్: సీఎస్‌సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్ అన్నారు. మండలంలోని దంతన్‌పల్లిలో ఎంపీపీ జైవంత్ రావుతో కలిసి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. లేబర్ కార్డు ఉన్న నిరుపేద కుటుంబాలకు 50 రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలాజీ, ధరణి రాజేశ్, దాసండ్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

జన ఆరోగ్య సమితి కమిటీ ఏర్పాటు

బోథ్: మండలంలోని పట్నాపూర్‌లో ఆరోగ్య ఉప కేంద్రం మొదటి సమావేశాన్ని వైద్యులు ప్రియాంక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా జన ఆరోగ్య సమితి కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా సర్పంచ్ పంద్రం సుగుణ, సభ్యులుగా నక్కలవాడ సర్పంచ్ విజయ్, బాబెర సర్పంచ్ సురేశ్, చింతగూడ యువజన సంఘం సభ్యులు విజయ్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలతో కమిటీని ఏర్పాటు చేశారు.

భవన నిర్మాణానికి నిధులు

బోథ్: మండల కేంద్రంలోని నాయీబ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు రూ. 3 లక్షలు మంజూరు చేసినట్లు సర్పంచ్ సురేందర్ తెలిపారు. గతంలో రెండు లక్షలు, ప్రస్తుతం రూ.3 లక్షలు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మునేష్, సంతోశ్, దామోదర్, మోహన్, రాజేశ్, సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

బోథ్: మండలంలోని సొనాల గ్రామానికి చెందిన జైకిషన్, సత్యనారాయణ, మహేశ్వర్, అరుణ్‌లు శనివారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రుక్మణ్‌సింగ్, సర్పంచ్ సురేందర్ పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య పరీక్షలు

బోథ్: మండల కేంద్రంలోని రైతువేదికలో భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 9 గంటలకు వైద్య పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. కార్మికులు ఆధార్ కార్డు, లేబర్ కార్డు తీసుకు రావాలని అన్నారు.

శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలి

నేరడిగొండ: శానిటేషన్‌ను పకడ్బందీగా నిర్వహించాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు లఖంపూర్, కుమారి గ్రామాల్లో ఆయన పర్యటించారు. సర్పంచులకు పలు సూచనలు చేశారు. సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జేపీఎల్ క్రికెట్ లీగ్ ప్రారంభం

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో జేసీ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో జూనియర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు జెర్సీలు అందజేశారు. మొదటి లీగ్ మ్యాచ్లో టైటాన్స్, రేంజర్స్ పోటీ పడగా రేంజర్స్ జట్టు విజయాన్ని సాధించింది. క్రికెట్ కోచ్ జయేంద్ర పటాస్కర్, కిషోర్, ఇంద్రనీల్, విద్యాసాగర్ కరుణాకర్, గౌతమ్, సింహాచలం పాల్గొన్నారు.

సన్మానం

నేరడిగొండ: ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ నిధి జిల్లా కన్వీనర్‌గా నియమితులైన చొక్కపల్లి రాములును ఘనంగా సన్మానించారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సత్కారించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జాదవ్ పరశురాం, జిల్లా కార్యవర్గ సభ్యులు గంధం నవీన్, తీగల నవీన్, సోనయ్య హీరాసింగ్, రాథోడ్ రాజశేఖర్, భీంరావు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

ఉట్నూర్‌రూరల్: మండలంలోని హనుమాన్‌నగర్‌లో ఉపాధిహామీ పనులు చేపడుతున్న కూలీలకు ఉట్నూర్ జెడ్పీటీసీ చారులత రాథోడ్ పండ్లు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె

కైలాస్‌నగర్: తమను స్కేల్ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు ఉద్యోగ భద్రతను కల్పించాలని వీవోఏలు చేపట్టిన సమ్మె శనివారంతో 34వ రోజుకు చేరింది. అయిన ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ.. వీవోఏలు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో బైఠాయించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఆర్థిక సాయం అందజేత

సిరికొండ: మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణా బ్యాంక్‌లో అటెండర్‌గా పని చేస్తున్న ఇచ్చోడ మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన నర్సయ్య ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదారాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. సిరికొండ గ్రామస్తులు రూ. 35,100 విరాళాలు సేకరించి, నర్సయ్య కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటన్న, ఉప సర్పంచ్ తోకల చందు, ఎక్బాల్, నర్సయ్య, రంజాన్, లతీఫ్, విజయ్, అశోక్, లచ్చు, లస్మన్న పాల్గొన్నారు.

ధర్నా విజయవంతం చేయండి

తాంసి: రైతులు పండించిన జొన్న పంటను పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేయాలని సోమవారం జిల్లా కేంద్రంలో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని రైతుస్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న కోరారు. శనివారం తాంసి మండలంలోని బండల్‌నాగాపూర్, కప్పర్ల గ్రామాల్లో జొన్నపంటలను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం ఎకరానికి 5.16 క్వింటాళ్ల జొన్నపంటను కొనుగోలు చేస్తామని అనడం సరికాదన్నారు. పరిమితి లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు ప్రకాశ్, మహేందర్, రామారావు, రమాకాంత్, రమేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంగెపు బొర్రన్న

‘బీసీలకు ఎమ్మెల్యే చేసిందేమీ లేదు’

ఆదిలాబాద్: బీసీశాఖ మంత్రిగా వ్యవహరించిన ఎమ్మెల్యే జోగు రామన్న బీసీల కోసం చేసిందేమీ లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో శనివారం మాట్లాడారు. తన రాజకీయ ఎదుగుదలకు కారణమైన బీసీలను విస్మరించారని ఆరోపించారు. జూన్‌లో జరిగే బీసీ డిక్లరేషన్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు క్రాంతికుమార్, సతీశ్, కొత్తపల్లి సంతోశ్, నరేశ్, రాము, సోనేరావు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

నేరడిగొండ: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు బాక్రే లక్ష్మణ్ అన్నారు. నేరడిగొండ మండల సోషల్ మీడియా కన్వీనర్, కో కన్వీనర్‌లుగా నియమితులైన అభిలాష్, ప్రవీణ్‌లను శనివారం పార్టీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో సాబ్లే సంతోశ్‌సింగ్, సోలంకి ప్రశాంత్, తమ్మల ఉదయ్, పవన్ కల్యాణ్, బొంతుకుల శ్రీను, బాక్రే శేఖర్, శ్రీధర్‌రెడ్డి, జాట్వే శ్రీను, బొదసు చిన్న దేవ్‌రావ్, కిరణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుహాసిని రెడ్డి

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఉట్నూర్‌రూరల్: యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సుధారాణి శనివారం ప్రారంభించారు. మండలంలోని దంతన్‌పల్లి, శాంతినగర్, బీర్సాయిపేట్ గ్రామాల్లో సర్పంచులు, ఎంపీపీ జైవంత్‌రావు, జెడ్పీటీసీ, ఐకేపీ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ ఏ రకానికి రూ. 2060, సాధారణ రకం రూ. 2040 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఎంపీపీ జైవంత్‌రావు, సర్పంచ్‌లు, ఐకేపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి

నార్నూర్: బంజారాల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తానని ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డినాయక్, జేఏసీ ప్రధాన కార్యదర్శి జాదవ్ శ్రీరాంనాయక్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలాజీ గుట్టపై వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ వారిని సన్మానించారు. బంజారాల సంస్కృతి, సంప్రదాయాలను యువతకు వివరించాలన్నారు. లంబాడాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అడే సురేశ్, రాథోడ్ నారాయణ్, యశ్వంత్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ దుర్గే కాంతరావు, చౌహాన్ మహేందర్, ఇరిగేషన్ ఈఈ రాథోడ్ విఠల్, అడే ధర్మేందర్ పాల్గొన్నారు.



రెడ్డినాయక్, శ్రీరాంనాయక్‌లను సన్మానిస్తున్న గ్రామస్తులు

దశల వారీగా అభివృద్ధి పనులు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

జైనథ్: అన్ని గ్రామాల్లో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం జైనథ్ మండలంలోని దీపాయిగూడలో రూ. 20లక్షలతో నిర్మించనున్న బస్‌షెల్టర్, రూ. 15 లక్షలతో నిర్మించనున్న రీడింగ్ రూం పనులకు అధికారులు, నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్, తహసీల్దార్ రాఘవేంద్రరావ్, ఎంపీడీవో గజానన్ రావ్, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, సర్పంచ్ బొల్లి గంగన్న, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు ఎనలేనివి

ఆదిలాబాద్: సమాజహితం కోసం స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎనలేనివని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠం వద్ద స్వాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన పెరుగన్నం పంపిణీ కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. మఠాధిపతి యోగానంద సరస్వతి స్వామి, గంగారెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

ఆదివాసీల అభ్యున్నతికి కృషి

బేల: రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం మండలంలోని రంభం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కుమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఆదివాసీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, నాయకులు తాక్రే గంభీర్, సతీశ్‌పవార్, ఇంద్రశేఖర్, ప్రమోద్‌రెడ్డి, తన్వీర్‌ఖాన్ పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న